జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 సంచిక :317 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 25 జూలై 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY

వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజి |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...



అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు

చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం

అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన


2లో..

గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం


2లో..

భారత టెక్కీలను దూరం పెట్టండి

# క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఏఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు- అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందిం చుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్ధంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్ధంగా వినియోగించవచ్చని

రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఎపిలో పెట్టుబడుల వెల్లువ

రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం

ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్,ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు

క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ

స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక

పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం

నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



2లో..


2లో..

## సాగర్ కుడికాల్వ నుంచి ఎపికి నీరు విడుదల

అనుమతులు లేకుండా నీటి విడుదలపై అభ్యంతరం

కెఆర్ఎంబికి ఫిర్యాదు చేసిన తెలంగాణ

దేశానికి ఆదర్శంగా తెలంగాణ ఆర్థిక, సామాజిక సర్వే

రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బిసి బిల్లు

రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం

రాహుల్, ఖర్గేలతో సిఎం రేవంత, భట్టి తదితరుల భేటీ

ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లి కార్జున ఖర్గే

# తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢిల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు- రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు.


2లో..

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు





అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష

న్యూఢిల్లీ: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు- ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.


2లో..

## బిఆర్ఎస్,కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

సిఎం రేవంత్ వైఖరిలో మార్పేనిదర్శనం

ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరంలపై నత్తనడక విచారణలు

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ విమర్శలు



## తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

హైదరాబాద్: భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తల మధ్య కేటీఆర్ కేక్ కట్ చేశారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలివచ్చి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలిపారు. వారందరికీ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. తనను అభిమానించే వారి ప్రేమ, ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానని చెప్పారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు మల్లారెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న కేటీఆర్**

పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ తన తల్లిదండ్రులు కేసీఆర్, శోభ ఆశీర్వాదం తీసుకున్నారు. తన సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షుతో కలిసి వెళ్లి కేసీఆర్‌ను కేటీఆర్ కలిశారు.





# హరిహర వీరమల్లు చిత్రం విడుదల

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నటించిన హరిహర వీరమల్లు చిత్రం విడుదల సందర్భంగా ప్రతాప్ థియేటర్ నందు వీక్షించి చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా కేక్ కట్ చేసి, పలాభిషేకం చేసి, టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్న ఆళ్లగడ్డ నియోజవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య మరియు జనసేన నాయకులు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు సినిమా, చారిత్రక నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని తెరకెక్కింది. దర్శకుడు కృష్ణం వంశీ శిష్యుడిగా గుర్తింపు పొందిన క్రిష్ జగర్లమూడి, ఈ చిత్రాన్ని విజువల్ మాధుర్యంతో మేళవించారని. 17వ శతాబ్దం మొఘల్ సామ్రాజ్య కాలంలో నడిచే కథలో, వీరమల్లు పాత్ర పవన్ కల్యాణ్‌కు సరైన వేదికగా నిలిచింది. ఆయన శౌర్యాన్ని, న్యాయపరమైన పోరాటాన్ని హైలైట్ చేస్తూ, కథ ఆసక్తికరంగా నడిపించారు. పవన్ కల్యాణ్ యాక్షన్ సన్నివేశాలు, ఆయన డైలాగ్ డెలివరీ అభిమానులను ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. నిధి అగర్వాల్ పాత్రకు తగిన ప్రాముఖ్యత ఇవ్వబడింది.ఎంఎం కీరవాణి సంగీతం చిత్రానికి పెద్ద ఆస్తిగా నిలిచింది. నేపథ్య సంగీతం వాతావరణాన్ని బలపరిచింది. గాఢత కలిగిన పాటలు, యుద్ధ సన్నివేశాల్లో వినిపించే సంగీతం ప్రేక్షకులను మైమరపిస్తుంది. జ్ఞానశేఖర్ కెమెరా వర్క్, గొప్ప దృశ్య కావ్యం లాగా ఆకర్షించింది. అలానే ప్రొడక్షన్ వ్యాల్యూస్ పటిష్టంగా ఉన్నాయి.మొత్తానికి హరిహర వీరమల్లు సినిమా పవన్ కళ్యాణ్ గారి అభిమానులకే కాకుండా సగటు సినిమా ప్రతి ఒక్క ప్రేక్షకుడిని అల్లరించేలా సినిమా గా ఉందని తెలియజేశారు.

# YCP యూత్ అధ్యక్షులు పసుపులేటి వెంకటేష్ ?

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులుగా స్థానిక యువనాయకుడం...లిపసుపులేటి వెంకటేష్ కు ఇచ్చేవిధంగా జడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి చెప్పినట్లు తెలుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం యువత బాగా కష్టపడి పని చేస్తే తప్పకుండా పదవులు వస్తాయని జడ్పీ చైర్మన్ అన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వెంకటేష్ మొదటి నుంచి పార్టీ కోసం బాగా పనిచేస్తున్నాడని ఆయన కొనియాడినట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా 26వ తేదీ శనివారం నాడు జరిగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల విస్తృత సమావేశంలో మండలానికి సంబంధించిన కొన్ని పదవులను అప్పజెప్పేందుకు యువతను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మండల వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షునిగా వెంకటేష్ కి బాగుంటుందని ఆయన దృష్టికి కొంత మంది తీసుకురాగా జడ్పీ చైర్మన్ పై విధంగా పేర్కొన్నారు. ఆ రోజున జరిగే సమావేశంలో యూత్ అధ్యక్షునితోపాటు మిగిలి ఉన్న మరికొన్ని పదవులను కూడా ఆ రోజే ప్రకటిస్తారని తెలుస్తోంది. ఏది ఏమైనా రెండు రోజులు వేచి ఉండాల్సిందే...

# రచయిత్రి పోల్కంపల్లి శాంతాదేవిని సన్మానించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి ఉదయం ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని శాంతాదేవి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.

ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి కథ నవల రంగంలో "ప్రతిభా పురస్కారం" అందుకున్న వనపర్తి చెందిన శ్రీమతి శాంతాదేవిని ని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్.,గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గత అరవై ఏళ్లకు పైగా కథ నవల రచయిత్రిగా ఆమె పాఠక లోకాన్ని తమ రచనలతో అలరించారని ఎస్పీ అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో పోల్కంపల్లి శాంతాదేవి పేరు పొందిన రచయిత్రిగా వెలుగొందారని,ఆమె నవలలు సినిమాలుగా,టీవీ సీరియల్స్ గా వచ్చాయని,ఆమె రచనలపై వివిధ విశ్వ విద్యాలయాలలో పరిశోధనలు చేసి డాక్టరేట్ పట్టాలను కూడా అందుకున్నారని ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ గుర్తు చేశారు. దాదాపు ఎనభై దాక నవలలు,వందకు పైగా కథలు రాసిన పోల్కంపల్లి శాంతాదేవి తెలంగాణ ప్రాంతం గర్వించదగ్గ రచయిత్రి అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో... విశ్రాంత డిఎస్పీ, సుబ్బరాజు . న్యాయవాదులు, శ్రీరామ్ రావ్, మన్మోహన్ రావ్, రఘువంశి రావ్, అశోక్ రావ్, తదితరులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్, బీ జే పీ. .బీసీ ల వ్యతీరేఖ పార్టీలు. ..

**ఉదయం న్యూస్ వనపర్తి**

42 శాతం రిజర్వేషణలను అడ్డుకుంటే మరో ఉద్యమం తప్పదుబీసీలు అందరు ఏకం కావలసిన సమయం ఆసన్నమైంది.గన్మోజుశ్రీనివాసచారి42 శాతం రిజర్వేషన్లను రాజకీయ కక్షతో ఎవరు కూడా అడ్డుకోవద్దని అడ్డుకుంటే మరో ఉద్యమనికి నాది పలకాలని, బీసీ లను ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా వినియోగించుకొని కీలుబొమ్మాలుగా ఆడించాయి,బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపిందని, ఇప్పుడు జరిగే పార్లమెంట్ సమావేశంలో కేంద్రంలో ఉన్న బీ జే పీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును ఆమెదించి చట్టభద్దత కల్పించాలని బీ జే పీ పార్టీ బీసీ ల పట్ల చిత్తశుద్ధుని నిలుపుకోవాలని, లేదంటే బీసీ అగ్రహానికి గురికాక తప్పదని గన్నోజు శ్రీనివాసచారీ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.ఇప్పటికైనా బీసీలు అందరు ఒక్కటై 42 శాతం రిజర్వేషన్ సాధించే వరకు ఒక్కటై పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని గన్నోజు శ్రీనివాస చారి పిలుపునిచ్చారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

**రాయచోటి, జూలై 24: (ఉదయంప్రతినిధి)**




క్రమశిక్షణ,పట్టుదల మంచి నడవడికతోనే విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని మానవతా సంస్థ చైర్మన్ గంగిరెడ్డి పేర్కొన్నారు గురువారం రాయచోటిలోనిమానవత సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నైతిక విలువల పై అవగాహన కార్యక్రమం. నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రమశిక్షణ,పట్టుదల మంచి నడవడికతోనే విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరన్నారు మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి, అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి .రాయచోటి పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు మానవత సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక్ విలువల సమాజంలో జరుగుతున్న పరిణామాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలనే కోరుకునే వారిలో తల్లిదండ్రుల తర్వాత గురువులే అని కొనియాడారు.అటువంటి గురువులను ,తల్లిదండ్రులను,పెద్దల గౌరవించుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచిని మాత్రమే పాటించాలని కోరారు.సెల్ ఫోన్ వాడకం చాలా ప్రమాదకరం అని అటువంటి సెల్ ఫోన్ వాడకానికి దూరంగా ఉండాలని సూచించారు.అదే విధంగా ప్రతి ఆడబిడ్డ చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదాలలో ,ఇతరుల వల్ల ఇబ్బందులు వస్తె డయల్ 112 కు ఫోన్ శక్తి టీం మీవద్దకు చేరుకొని మిమ్మల్ని రక్షిస్తారని తెలిపారు.మానవత సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థుల్లో నైతిక విలువలు
పెంపొందేలా,మొక్కలు నాటడం ,అంబులెన్స్,శాంతి రథం,బాడీ ఫ్రీజర్ ల ద్వారా వంటి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో హెడ్మాస్టర్ సైరా భాను,ఉపాధ్యా సిబ్బంది,మానవత సంస్థ సభ్యులు రామచంద్రారెడ్డి ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డును బాగు చేయండి మా బాధలు పట్టించుకోండి



**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

ఈ రోడ్డును బాగు చేయండి మా బాధలో కాస్త పట్టించుకోండి అంటూ ఆ దారిన వెళ్లే ప్రజలతో పాటు కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థినీ విద్యార్థుల బాధలు వర్ణనాతీతం వివరాలు ఎక్కితే మైదుకూరు పట్టణం కడప రోడ్డు పాత సాయిబాబా గుడి నుండి మార్కెట్ కు పోయే దారి వర్షం వస్తే చెరువు ను తలపిస్తున్న వైనం ఆ దృశ్యాన్ని పైన ఉన్న చిత్రంలో చూస్తే మీకే తెలుస్తుంది అంటూ అధికారుల ను వేడుకుంటున్నారు.
చిన్నపాటి వర్షం వచ్చిన
నీరు నిలబడి దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
నీరు నిలబడటం వల్ల కళాశాల కు వెళ్లే విద్యార్థులు సైతం నడవడానికి ఇబ్బంది పడుతున్నారంటున్నా ఆ ప్రాంత ప్రజలు విద్యార్థులను అడిగితే వారి బాధలు వర్ణనాతీతమే .
నీరు నిల్వ లేకుండా సత్వరం అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఆ ప్రాంత ప్రజలు మాట్లాడుతూ అధికారులు ఎటు పట్టించుకోరు అయ్యా ఎమ్మెల్యే గారు మీరైనా దృష్టి పెట్టండి మీరు అనుకుంటే ఈ రోడ్డు వెంటనే బాగుపడుతుందని నమ్మకం మాకు ఉందని వారు పేర్కొనడం విశేషం.

# చీని నిమ్మకాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి.



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

కడప జిల్లాలోని చీని నిమ్మకాయల రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో విలేకరులతో మాట్లాడుతూ ఎన్. డి. విజయ జ్యోతి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గం లో ని ఎక్కువగా చీని నిమ్మకాయలు పంట అధికంగా ఉన్నందువల్ల వారికి గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని 50 వేలు ఉండే ధర 15 వేలకు రావడం చాలా దారుణమని దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని రేటు పెంచి రైతుల దగ్గర నుండి మార్కెట్లో దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వం వారి దగ్గర నుంచి కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ లో నిల్వ ఉన్న చీని నిమ్మకాయల రైతులకు భరోసా కల్పించి ప్రభుత్వం నష్టపోయిన రైతులకు వెంటనే ఆదుకోవాలని అలాగే రైతుల వద్ద నుండి కొన్న చీని నిమ్మకాయల నగదును రైతులకు తొందరగా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రవకుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్ , కమలాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ , మాజీ రాష్ట్ర కార్మిక సంఘం చైర్మన్ పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# గుర్తింపు శిబిరాలు ఏర్పాటు

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**

మన ప్రియతమ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు మైదుకూరు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో దివ్యాంగులు మరియు వయో వృద్ధుల కొరకు సహాయ పరికరములు గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది ఎమ్మెల్యే పి ఏ ఆది ఒక ప్రకటనలో తెలిపారు.3 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఖాజిపేట మండలం, మైదుకూరు మున్సిపాలిటీ మరియు రూరల్ ఏ మైదుకూరు బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శిబిరాలు నిర్వహిస్తారన్నారు.5వ తేదీమంగళ వారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు బ్రహ్మంగారిమఠం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు.బికావున ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



# అమావాస్య సందర్భం

**ఉదయం న్యూస్ వనపర్తి**

జోగులాంబ అమ్మ దర్శనం చేసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమావాస్య సందర్భంగా శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ మర్యాదలతో వేదపండితులు స్వాగతం పలికి ఆశీర్వచనం ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు.

# నేడు ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించనున్న అప్పా వేణుగోపాల్ రాయల్

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ గా ఉప్పర్లపల్లె గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు అప్పా వేణుగోపాల్ రాయల్ శుక్రవారం రోజున బాధ్యతలను స్వీకరించనున్నారు.అదేవిధంగా ఉపర్లపల్లి సొసైటీ మెంబర్లుగా రాంపురం భీమ లింగప్ప,దిగువ చింతలకొండ చిన్న పెద్దయ్య లు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు.ఈ సందర్భంగా అప్పా వేణు మాట్లాడుతూ సొసైటీ చైర్మన్ గా ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాం బాబుకు మరియు తుగ్గలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.సొసైటీల అభివృద్ధి కొరకు మరియు రైతుల అభివృద్ధి కొరకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

# ఆదోనిలో విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ సమస్యపై దృష్టి




**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

డి ఎస్ ఎఫ్, జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ....
పెద్దపెద్ద వాహనాలను ఆదోని టౌన్ లోకి అనుమతించరాదు. అని మాట్లాడడం జరిగింది. విద్యార్థులు పాఠశాలకు కళాశాలకు వెళ్ళే సమయాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలను బైపాస్ రోడ్డు మార్గంలో మళ్లించాలని కోరడం జరిగింది. దానికి మేడం గారు స్పందించి విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను బైపాస్ నుండి వెళ్లే విధంగా చూస్తామని చెప్పడం జరిగిందిలి
అదేవిధంగా ఆదోనిలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొన్ని పాఠశాలలో ఫిట్నెస్ లేని బస్సుల పై విచారణ జరిపి సీజ్ చేయాలని, అని చెప్పడం జరిగింది...ఆదోని పట్టణంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య చాలా ఎక్కువగా ఉంది.... ముఖ్యంగా ఆదోని పట్టణం లోకి పెద్ద పెద్ద వాహనాలు రావడం వల్ల చాలా హెవీగా ట్రాఫిక్ అనేది విపరీతంగా పెరిగిపోయింది... గతంలో చూసుకుంటే పెద్ద పెద్ద వాహనాలు రావడం వల్ల ట్రాఫిక్ ఉండటం వల్ల గతంలో ఒక విద్యార్థి కూడా చనిపోవడం జరిగింది... ట్రాఫిక్ సమస్యను గుర్తుంచుకొని పెద్దపెద్ద వాహనాలను బైపాస్ రోడ్డు ద్వారా వాహనాలను మళ్ళించే విధంగా చూడాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ %DSF% విద్యార్థి సంఘంగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు చిన్న డానిల్ మాట్లాడం జరిగింది.

ఉదయం న్యూస్





## బంగారు కుటుంబం.. పేదల ఆర్థికాభివృద్ధికి శ్రీకారం

పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)

పేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి సర్కారు తలపెట్టిన పీ4 పథకం ప్రగతి పథంలో పయనిస్తోంది ఎంపీడీవో కవిత రెడ్డి పేర్కొన్నారు.పత్తికొండ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని, గుత్తి రోడ్డు 3 వ సచివాలయం నందు, పీ4 పథకం బంగారు కుటుంబాలు మార్గదర్శకులపై, సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం, డిప్యూటీ ఎంపీడీవో నరసింహులు బంగారు కుటుంబాలపై మాట్లాడుతూపేదరిక నిర్మూలనే ధ్యేయంగా కూటమి సర్కారు తలపెట్టిన పీ4 పథకం ప్రగతి పథంలో పయనిస్తోంది.. సేవా మనస్తత్వం ఉన్న సంపన్న కుటుంబాలు సమాజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలను దత్తత తీసుకొని వారికి అండగా నిలవడమే దీని ప్రధాన లక్ష్యం.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేదరికమే ప్రధాన సమస్యగా ఉందని దాన్ని సమూలంగా రూపుమాపాలని నిర్ణయించారు.పలు రకాల ప్రయోజనాలు...ఆమోదం తెలిపిన కుటుంబాలకు పలు రకాల ప్రయోజనాలు కలగనున్నాయి. వారికి ఇళ్ల నిర్మాణం, పరిశుభ్రమైన వనరులు, తాగునీరు, పారిశుద్ధ్యం, డిజిటల్ కనెక్టివిటీ, సౌరవిద్యుత్తు వంటి సదుపాయాలు కల్పిస్తారు. వారి పిల్లలకు చదివించడంతో పాటు, పలు రకాల నైపుణ్యాలు, ఉద్యోగ సదుపాయాల కల్పనకు మార్గదరు అండగా నిలుస్తారు. ఫలితంగా ఆయా కుటుంబాల జీవనోపాధి మెరుగుపడటం, పేదరికంనుంచి గట్టెక్కడమే అంతిమ లక్ష్యంగా ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభ నందు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది పాల్గొనడం జరిగినది

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి... ఎంపీడీవో విశ్వ మోహన్

తుగ్గలి:ఉదయం న్యూస్:



గ్రామాలలో నివసించే ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో విశ్వమోహన్ తెలియజేశారు. గురువారం రోజున మండల పరిధిలోని గల రాంపురం గ్రామపంచాయతీ నందు ఇంటింటికి చెత్త బుట్టలను అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.ప్రజలందరూ చెత్త బుట్టాలను వినియోగించి తడి మరియు పొడి చెత్తలను సేకరించి ఆ చెత్తను పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని వారు తెలియజేశారు.అదేవిధంగా గ్రామంలో గల ఓవర్ హెడ్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించారు.ప్రజలందరూ బహిరంగ మల విసర్జనను వీడనాడి వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,సర్పంచ్ కమల్ భాష,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,గోవిందరాజులు, టిడిపి నాయకులు గంపల చంద్రన్న, మద్దిలేటి,వెంకట్రాముడు,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేత

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

పత్తికొండ నూర్ (ఉదయంన్యూస్)



పత్తికొండ మండలంలో ప్రశాంత వాతావరణంలో ముందస్తు కార్యాకరణ ప్రణాళిక చర్యలతో గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ చాంబర్‌లో పత్తికొండ టౌన్ సీఐ జయన్న, అన్వర్ భాష, చక్రధర్, బుగ్గప్ప, పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలోఅడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, శ్రీనివాసాచారి, ఉపేంద్రబాబు, హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు, ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు

## హాస్టల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి ఏఐఎస్ఎఫ్

### విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



పత్తికొండ: నూర్ (ఉదయంన్యూస్)

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ )రాష్ట్ర సమి పిలుపులో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండ మండలంలోని APRS ప్రశ్నేషణ్ బాలుర హాస్టలను సందర్శించిన ఏఐఎస్ఎఫ్ పత్తికొండ మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి వినోద్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్లో మౌలిక వఅతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న కమాటి, వాచ్మెన్, పోస్టులను భర్తీ చేయాలని అదేవిధంగా విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, ఇవ్వాలని విద్యా సంవత్సరం ప్రారంభించిన ఇప్పటివరకు విద్యార్థులకు
పెట్టెలు కానీ ప్లేట్లు కానీ దుప్పట్లు కానీ అందకపోవడం సిగ్గు చేటని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు విద్యార్థులకు భోజనం సరిగా ఉండడం లేదని చెప్పారుఅక్కడ పనిచేస్తున్నటువంటి టీచర్లు . విద్యార్థులను పశు వుల కన్నా హీనంగా భావిస్తున్నారు టీచర్లపై చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్నటువంటి హెచ్ఎం కు చెల్లించడం జరిగింది ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల సెక్రటరీ రంగస్వామి అధ్యక్షులు బాబు ఉపాధ్యక్షులు మనోహర్ విక్రమ్, తదితరులు పాల్గొన్నారు

# లక్ష కోట్ల లిక్కర్ స్కాం... నిగ్గు తేల్చండి...

## సిట్ విచారణ కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లుంది.

### వైఎస్ షర్మిలా రెడ్డి

### ఏపి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు

కడప (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



లిక్కర్ స్కాం లో సిట్ విచారణ కొండను తవ్వి ఎలకను పట్టినట్లుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. ఆమె గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎంతసేపు డిస్టిలరీ ల చుట్టే విచారణ సాగుతుందన్నారు. లిక్కర్ స్కాం వెనుక కమీషన్లు మాత్రమే చూపుతున్నారు. కమీషన్ల కోసం డిస్టిలరీలను బెదిరించారని చెప్తున్నారు.- డెన్ లు ఉన్నాయని, కిక్ బ్యాగ్స్ అందాయని,నెలకు 50 నుంచి 60 కోట్లు ముడుపులు అందాయని అంటున్నారు.- లిక్కర్ స్కాం ఇంతకే పరిమితం కాదు.- లిక్కర్ స్కాం లో 3500 కోట్లు మాత్రమే కాదు, డిస్టిలరిల దగ్గర నుంచి కన్స్యూమర్ వరకు మద్యం చేరడం మొత్తం కుంభకోణం మే , లిక్కర్ స్కాంలో ప్రపంచంలో ఎక్కడ లేని అవినీతి జరిగింది. డిజిటల్ పేమెంట్స్ లేకుండా ఓన్లీ క్యాష్ పద్ధతి ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రంలో మాత్రమే, డిజిటల్ పేమెంట్స్ ఉండాలని చెప్పే ఈ యుగంలో కూడా ఓన్లీ క్యాష్ అనడం బహుశా ఎక్కడా జరగలేదు. ఏపీ లిక్కర్ స్కాం ఆర్థిక నేరం.- ఓన్లీ క్యాష్ పద్ధతిలో మద్యం అమ్మకాలు చేసింది అనధికార అమ్మకాల కోసమే,- నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను భారీగా అమ్మారు. - అనధికార మద్యం అమ్మి వేల కోట్లు దోచేశారు.- అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు లిక్కర్ స్కాం మీద శ్వేతపత్రం ఇచ్చారు.- లక్ష కోట్ల మద్యం అమ్మకాలు జరిగితే డిజిటల్ పేమెంట్స్ కేవలం 600 కోట్లు వచ్చాయన్నారు.- 99 వేల కోట్లు ఎక్కడ పోయాయో తెలియదు అన్నారు- ఒక్క శాతం కూడా లిక్కర్ సొమ్ము ప్రభుత్వానికి రాలేదు. అన్నారు.- చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో చేసిన ఆరోపణలో విచారణ జరపాల్సి ఉంది.- లక్ష కోట్ల లిక్కర్ స్కాం పై నిజాలు నిగ్గు తేల్చాలి. వైసిపి హయంలో ట్రస్టెడ్ లిక్కర్ అమ్మలేదు. హానికరమైన మద్యాన్ని అమ్మారు- హానికర మద్యాన్ని ప్రోత్సహించారు.- అటువంటి కంపెనీలకే అనుమతులు ఇచ్చారు.- రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుకున్నారు.- రాష్ట్రంలో 30 లక్షల మందికి కిడ్నీ,లివర్ సమస్యలు వచ్చాయని కూటమి ప్రభుత్వం చెప్పింది.- రాష్ట్రంలో హానికరమైన మద్యాన్ని తాగి 30 వేల మంది వరకు చనిపోయారని చెప్పారు.- లక్షల మందికి నరాల బలహీనత సమస్యలు వచ్చాయని మీరు నియమించిన కమిటీలు రిపోర్ట్ ఇచ్చాయి.- ఈ అంశంపై కూడా దర్యాప్తు జరగాలి- క్యాష్ పద్ధతిలో ఎందుకు అమ్మకాలు చేశారో విచారణ జరగాలి- ట్రస్టెడ్ కంపెనీ ల లిక్కర్ ను ఎందుకు నిషేధించారో విచారణ జరగాలి- లిక్కర్ విచారణ సందర్భంగా జగన్ ను సూటిగా ప్రశ్నిస్తున్నాం- ట్రస్టెడ్ లిక్కర్ కాకుండా..లో గ్రేడ్ లిక్కర్ ను ఎందుకు అనుమతించారు ? - డిజిటల్ పద్ధతిలో కాకుండా ఓన్లీ క్యాష్ ఎందుకు అమ్మారు ? - నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ను ఎందుకు అమ్మారు ? జగన్ కి అవసరం అయిన వాటిని మాత్రమే సమాధానం చెప్తారు.- ఆయనకు హాని అనుకున్నవి మాత్రం నోరు విప్పరు.రుషికొండ ను ఎందుకు కోరిగారు చెప్పలేదు ?- వివేకా హత్య విషయంలో సాక్షి గుండెపోటు అని చెప్తే దానికి సమాధానం చెప్పలేదు.- రక్తపు మడుగులో వివేక హత్య జరిగితే హార్ట్ ఎటాక్ అని కథలు అల్లారు- జలయజ్ఞం ప్రాజెక్ట్ లు ఎందుకు పూర్తి చేయలేదు అంటే సమాధానం చెప్పలేదు- గంగవరం పోర్ట్ ను అదానీ కి అప్పజెప్తే ఎందుకు...చేశారు అంటే సమాధానం లేదు- పోలవరం ఎత్తు తగ్గించిన పాపం జగన్ ది అంటే...దానికి సమాధానం లేదు.సమాధానం చెప్పాల్సిన పాయింట్ ను పక్కన పెట్టీ చుట్టూ ఉన్న అంశాలు మాట్లాడటం జగన్ కి అలవాటన్నారు.- జగన్ అరెస్ట్ చేస్తారా లేదా అనేది చూడాలి- విచారణను బట్టి ఏం నిర్ణయం తీసుకుంటున్నారో చూస్తున్నాం- కాంగ్రెస్ పార్టీ చంద్రబాబు కి బి టీమ్ అవ్వాల్సిన అవసరం లేదు- జగన్ మోహన్ రెడ్డి మాత్రమే బీజేపీ కి బి టీమ్.. దత్తపుత్రుడు- అధికారంలో ఉన్న 5 ఏళు బీజేపీ కి జగన్ దత్తపుత్రుడన్నారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా %జూ% ఎంపీలు ఈనాటికి మోడీకి మద్దతు ఇస్తున్నారుఈ రాష్ట్రంలో బాబు,జగన్,పవన్ ముగ్గురు బీజేపీకి తొత్తులు గా మారారన్నారు.

# నేటి మొక్కలే.... రేపటి వృక్షాలు..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ



నేటి బాలురే.. రేపటి పౌరులు అన్న చందంగా నేడు మనం నాటిన మొక్కలే వృక్షాలుగా మరి భావితరాలకు చక్కని ఫలసాయాన్ని ఇస్తాయని వృక్ష యజ్ఞం సేవాసమితి వ్యవస్థాపకురాలు లావణ్య తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన
హరిహర వీరమల్లు సినిమా విడుదల అయిన సందర్భంగా ఆళ్లగడ్డ లోని ప్రతాప్ థియేటర్ ఆవరణలో వృక్షయజ్ఞం సేవా సమితి, జనసేన కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ మరియు ప్రేక్షకులకు ఉచితంగా తమ నర్సరీలో పండించిన మొక్కలను లావణ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృక్ష యజ్ఞం లావణ్య మాట్లాడుతూ.. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్య భూతం నివారణకు పర్యావరణ పరిరక్షణ ముఖ్యంగా జరగాలన్నారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా తాము కూడా వృక్ష యజ్ఞం సేవా సమితి తరపున విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆళ్లగడ్డలో నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. తనకు సహకారం అందజేస్తున్న ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.
సెలబ్రిటీలు, రాజకీయ, సినీ ప్రముఖులు తమ అభిమానులకు మొక్కల ప్రాధాన్యతను తెలియజేస్తూ యాడ్స్ (ప్రకటనలు) ఇస్తే అభిమానులు మరింత ఉత్సాహంగా ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు వస్తారని లావణ్య అభిప్రాయం వ్యక్తం చేశారు.

సీనియర్ జర్నలిస్టుకు మొక్క పంపిణీ..

ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ పాత్రికేయులు, సీనియర్ జర్నలిస్టు కె. పెద్ద వెంకట సుబ్బారావుకు వృక్ష యజ్ఞం వ్యవస్థాపకురాలు లావణ్య ఉసిరి మొక్కను అందజేసి ఆయన ఆశీస్సులు అందుకున్నారు.
జనసేన పార్టీ రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు మాబు హుస్సేన్ మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినిమా విడుదల సందర్భంగా వృక్ష యజ్ఞం ద్వారా మొక్కలు నాటే కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ పార్టీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని మాబు హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగ ప్రసాద్, నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తలు చింతకుంట నారాయణరెడ్డి, సజ్జల నాగేంద్ర, రామయ్య, మంగమ్మ ప్రసాద్ , పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు.
తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మానవత్వం పరిమళించే పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఔదార్యం.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కేటీఆర్ జన్మదిన సందర్భంగా తల సేమియా బాధితులకు రూ. 3 లక్షల చెక్కు అందజేత ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని అభినందించిన కేటీఆర్.సామాజిక సేవలను ఉధృతం చేయాలని కేటీఆర్ పిలుపు మ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని అభినందించిన కేటీఆర్, మాజీ ఎంపీ కవిత.తెలంగాణ మార్గదర్శి కేటీఆర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి.

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని ఈ విషయంలో పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి నిరూపించారని, తల సేమియాతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తుల సహాయార్థం తన జన్మదినాన్ని పురస్కరించుకొని మూడు లక్షల రూపాయలు చెక్కు తన చేతుల ద్వారా అందజేయడం ఎంతో సంతోషంగా ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకమరామారావు అభినందించారు. బిఆర్ఎస్ అధినేత కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లో జరిగిన జన్మదిన వేడుకలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా హాజరయ్యారు. కేటీఆర్ చేతుల మీదుగా 3లక్షల చెక్కును ఎమ్మెల్సి నవీన్ రెడ్డి తల సేమియా వ్యాధిగ్రస్తులకు చెక్కును అందజేశారు. మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ. ఎమ్మెల్సి నవీన్ రెడ్డిని అభినందిస్తు ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. తల సేమియా వ్యాధిగ్రస్తులను సామాజికంగా ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ సూచించారు. తన జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున సామాజిక సేవ కార్యక్రమాలు ఆర్థికంగా ఇతర రూపకంగా చేపట్టిన అభిమానులకు పార్టీ ప్రజాప్రతినిధులకు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వ్యాధి గ్రస్థులకు వైద్య సహాయర్థం ఉమ్మడి పాలమూరు జిల్లా తరఫున 3 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు ద్వారా కేటీఆర్ చేతుల మీదుగా అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు కేటీఆర్ ఎన్నో జరుపుకోవాలని రాష్ట్రానికి మార్గదర్శక నిలవాలని తెలంగాణ అభివృద్ధి విషయంలో ఒక దిక్సూచిగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రాబోయేది తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కవిత నవీన్ కుమార్ రెడ్డిని అభినందించారు.

## వచ్చే నెల నుంచి ఒంటిమిట్టలో మూడుపూటల అన్నప్రసాదం

బద్వేలు ఉదయం ప్రతినిధి



వచ్చే నెల నుంచి ఒంటిమిట్టలో మూడుపూటల అన్నప్రసాదం

ఆంధ్రప్రదేశ్ : భక్తులకు శుభవార్త. తిరుమలలో అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా పరిపాలన భవనం నిర్మించాలని టీటీడీ నిర్ణయించింది. పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆలయ ఈవో శ్యామలరావు మీడియాకు తెలిపారు. 700 మంది వేదపారాయణదారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆగస్టు నెల నుంచి మూడు పూటలు ఒంటిమిట్టలోని కోదాండరామాలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## 20,23,326 లక్షల రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

బద్వేలు ఉదయం ప్రతినిధి



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలను సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నారు తెలుగుదేశం పార్టీ, బద్వేల్ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి 20,22,326 లక్షల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు స్వచ్ఛందంగా అందజేశారు. కార్యక్రమంలో విజయమ్మ మాట్లాడుతూ...ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందిచి సహకాలంలో ఆశ్రయ, విద్య, వైద్యం, వృద్ధాప్య ఆసక్తులు వంటి అత్యవసర జీవోపాధిలను ఎదుర్కొనే పరిస్థతల్లో ఉన్న సామాన్య కుటుంబాలకు ఊరట కల్పిస్తుందన్నారు.

# బి.మఠం వేమారెడ్డి అన్నదాన సత్రం నందు సమావేశమైన వైఎస్ఆర్సిపి నాయకులు..ఖ

### హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్ రామగోవిందరెడ్డి..

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



-మండల కేంద్రంలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం గురువారం జరిగినది. సమావేశానికి ముఖ్యఅతిథిగా భీమటం జడ్పిటిసి సభ్యుడు, కడప జిల్లా జడ్పీ చైర్మన్ ముత్యాల రామ గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ 26వ తేదీ శనివారం రోజున బాబు షూరిటీ మోసం గ్యారంటీ లో భాగంగా సమావేశం జరుగుతున్నదని ఈ సమావేశానికి కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి గారు, కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కమిటీ చైర్మన్ ,మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి హాజరుకానున్నారని ఆయన తెలిపారు. కాబట్టి బ్రహ్మంగారి మఠం మండలంలోని అన్ని పంచాయతీల నుంచి సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు వార్డు మెంబర్లు పార్టీ మండల అధ్యక్షుడు తో పాటు వివిధ అనుబంధాల సంఘాల సభ్యులు తోపాటు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి దగ్గరుండి కార్యకర్తలను తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు .ఈ సమావేశానికి పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్ యాదవ్,మాజీ సహకార సంఘం చైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి,సర్పంచులు పెద్దిరెడ్డి ఓబుల్ రెడ్డి,వాక మల్ల అనంతరెడ్డి,మాజీ ఎంపీటీసీ పసుపులేటి రామయ్య,యువ నాయకులు పసుపులేటి వెంకటేష్, భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి,సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,బిజి వేముల మోహన్ రెడ్డి,బసిరెడ్డి దుగ్గిరెడ్డి,కనుపర్తి నాగేశ్వర్ రెడ్డి,శీలం పెద్దిరెడ్డి, యత్తపు సుబ్బారెడ్డి,జోగయ్య,బండి సుబ్బరాజా,గురుమూర్తి, వివేక ,నాగార్జున, శివారెడ్డి, సోమయ్య,మదిరెడ్డి పల్లె రమణారెడ్డి,యూత్ రమణారెడ్డి,ఎంపిటిసి లు ఈశ్వర్ రెడ్డి,మనోహర్,రామగురువి రెడ్డి,భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి వెంకటయ్య,చక్రపాణితో సహా కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా పెద్దులపల్లి ప్రభాకర్ ఎన్నిక

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



ఈనెల 22 23 తేదీల్లో బద్వేల్ లో జరిగిన 25వ జిల్లా మహాసభల్లో బ్రహ్మంగారిమఠం మండలానికి చెందిన పెద్దలపల్లి ప్రభాకర్ ను సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......... బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రజా సమస్యల పట్ల నిరంతర పోరాటాలు,స్థానిక సమస్యలు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం లో మరియు మండలం లో భూ కబ్జాలపై అధికారులు ఉక్కుపాదం మోపాలని అయన అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన భూకబ్జాలు ఆగడం లేదని కొత్తగా వచ్చిన తహసీల్దారు భూకబ్జాలపై ప్రత్యేక ద్రుష్టి పెట్టి భూకబ్జాలను అరికట్టాలని అయన పేర్కొన్నారు. భూకబ్జాదారులు ప్రభుత్వ, ఇనాం, దేవాదాయ భూములను సైతం వదలకుండా కబ్జా చేస్తున్నారని, ఈ కబ్జాలకు రెవిన్యూ కార్యాలయ సిబ్బంది కనుసన్నల్లో జరుగుతున్నాయని, వంకలు సైతం ఆక్రమిస్తున్నారని, కబ్జాకు గురైన భూములను ఒక్కొక్కటిగా స్వాదీనం చేసుకొని భూమి లేని పేదలకు కుటుంబానికి 2 ఎకరాల భూమి మంజూరు చేయాలనీ అయన డిమాండ్ చేసారు. లేని పక్షం లో మండల వ్యాప్తంగా కబ్జాకు గురైన భూములను గుర్తించి ఆందోళనలు నిర్వహిస్తామని అయన హేచ్చరించారు.

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్...

నిధుల మంజూరుకు సిఎం సుముఖత.

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



విజయవాడ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో శాసనసభ్యుడు మైదుకూరు నియోజకవర్గం లోని వివిధ అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బ్రహ్మంగారిమఠంలోని ఈశ్వరి దేవి మఠం పునర్నిర్మాణం కోసం పిడిఎఫ్ కింద విడుదల చేస్తామన్న మూడు కోట్ల రూపాయల నిధుల విడుదలపై ఆయన గుర్తు చేయగా ముఖ్యమంత్రి స్పందించి తక్షణమే ఆ నిధుల విడుదలకు మార్గం శుభం చేయడమే కాకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు తెలుస్తోంది. అలాగే మైదుకూరు పురపాలక పరిధిలో 120 కోట్లతో నిర్మించ తలపెట్టిన శాశ్వత తాగునీటి పథకం ఫైల్ క్లియరెన్స్ తదితర అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ తీసుకెళ్లారు. వీటి పైన కూడా ఆయాశాక ఉన్నతాధికాలని పిలిపించి తక్షణమే వాటిని చూసి నిధుల విడుదలకు మార్గం శుభం చేయాలని ఆదేశించినట్లు తెలిసింది.

ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లోని వైయస్ఆర్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠం మండలంలో జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి మఠం అభివృద్ధికి కేంద్ర ప్రసాద పథకం కింద 45 కోట్ల నిధుల మంజూరు కోసం భారత ప్రభుత్వ సాంస్కృతిక మరియు పర్యాటక మంత్రికి ప్రతిపాదనలు పంపామని సంబంధిత అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని పుట్టా సుధాకర్ యాదవ్

కోరగా తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ.. బ్రహ్మంగారి మఠం అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారన్నారు.

మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం మీరు చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ను ముఖ్యమంత్రి అభినందించారు..సంక్షేమం కోసం నిరంతరం ఇదే వరవడితో.. ఇదే ఆలోచనతో కొనసాగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## అనుకుంటే సాధించలేనిది ఏది లేదు

గంగాధర కాంప్లెక్స్ మీటింగ్ లో జిల్లా విద్యాధికారి చైతన్య జైన్:

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాధికారి చైతన్య జైన్ గంగాధర మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరయ్యారు. గ్రంథాలయ కమిటీలు, నిర్వహణ తదితర అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించి పలు సూచనలు చేశారు. చదవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, సమాజంలో నిర్మాణాత్మక వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది అని, చదివే అలవాటును ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచన చేశారు. సమాజంలో డిమాండ్ గా ఉన్న ఆంగ్ల మాధ్యమం మీద ఎక్కువగా శ్రద్ధ చూపించాలని, ఆంగ్లం నేర్పిస్తే ప్రపంచాన్ని చుట్టిరావచ్చు అని పిల్లల్లో ప్రేరణ కల్పించారు.

మండలంలో విద్యాధికారి ప్రభాకర్ రావ్ సుమారు 689 నూతన ప్రవేశాలు పెంపొందించడం శుభసూచకమని, అనుకుంటే సాధించలేనిది ఏది లేదు అని తెలిపారు. పుస్తకాల బరువుపై వారు చేస్తున్న కృషి అభినందనీయం అని, త్వరలో ఆ ప్రయోగ పరిశీలన కోసం రాష్ట్ర స్థాయి బృందం రాబోతుందని వారి కృషిని అభినందించారు. పాఠశాలల్లో గ్రంథాలయ స్థితిగతులపై టీచర్లతో చర్చించి, వెంటనే ఆ దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారని సమాజానికి తెలపడంలో ప్రగతి, మార్కులు, విద్యార్థుల ప్రవర్తన మార్పు, సృజనాత్మకత, భాగస్వామ్యం సూచికలుగా నిలుస్తాయని ఆ దిశగా ఈ విద్యా సంవత్సరం అందరం కలిసి ముందుకు వెళ్దామని అన్నారు.

కరీంనగర్ లో ఇప్పటికే మార్పు ప్రారంభం కావడం శుభ సంకేతంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు తో పాటు రిసోర్స్ పర్సన్ శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

నంగునూరు ప్రతినిధి, ఉదయం న్యూస్



మండల కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు వెరిఫై చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేసి రిజిస్టర్ లో కంప్లైంట్ రాయగా కలెక్టర్ సమాచారం తెలీగానే వెంటనే విచ్చేసిన డాక్టర్ నీ డ్యూటీ సమయం లో ఆసుపత్రి వదిలితే కటిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్ మరియు నర్సులు సిబ్బంది డిప్యూటెషన్ లేదా అత్యవసర విధులలో వెళితే ఆర్డర్ కాపీనీ ఆసుపత్రి లో తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. డైట్ ఛార్జర్స్ ఏ విధంగా ఇస్తున్నారనీ ఆరా తీశారు. ఆయుష్ రూమ్ లకు తాళం వేసినందున అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ డాక్టర్ రెగ్యులర్ గా రావాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని కాలం చెల్లిన వాహనాలు వెంటనే తీసేయాలని సిబ్బందికి తెలిపారు. తహసిల్దార్, ఎంపీడీవో లు తరుచు ఆసుపత్రి నీ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.

మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు 50 మంజూరుకు 39 గ్రౌండింగ్ అయ్యాయనీ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. మిగతా ఇల్లు సైతం తప్పనిసరిగా గ్రౌండింగ్ అయ్యేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారులైన జెట్టి చైతన్య ఇంటిని పరిశీలించి వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే అంతే వేగంగా మీ అకౌంట్ లో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇల్లు అక్కనపల్లి గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు 3 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని లబ్ధిదారుడైన కడవేర్గు ఉప్పలయ్య ఇంటి నిర్మాణం నీ పరిశీలించి బేస్మెంట్ డబ్బులు అకౌంట్ లో వచ్చాయని మిగత నిర్మాణం సైతం పూర్తిచేయాలని ఆదేశించారు.

కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత ఎంపీడీవో లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.



# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు?

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు.

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో గల సిఎస్సి విఎల్ఈ, శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

## నందవరంలో పర్యటించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు బీసీ రాజారెడ్డి...

కొలిమిగుండ్ల జులై 24 (ఉదయం న్యూస్):



బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసి ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలను గ్రామ ప్రజలు భక్తులు కలిసి గురువారం నాడు వైభవంగా నిర్వహించారు. నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సోదరుడు బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తమ తల్లిదండ్రులు బిసి గురెడ్డి బీసీ లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బీసీ రాజారెడ్డి ఘనంగా ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తం ఇచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బీసీ రాజారెడ్డి చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు గ్రామ టిడిపి నాయకుడు పివి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సోమప్ప సర్కిల్ పేరు అసలు మారదు..




**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారిని చేనేతలను దూరం చేయాలనే కుట్ర చేస్తున్నారు విభేదాలు సృష్టించడమే కోనేరు పనిప్రజలు కోనేరు నాగేంద్ర చేస్తున్న తప్పుడు ప్రచారాలు నమ్మవద్దుబి పట్టణం సుందరీకరణలో భాగంగా జాతీయ జెండాను పెడుతున్నాంబిఎన్ని తరాలు వచ్చిన సోమప్ప పేరు మర్చిపోయే ప్రసక్తే లేదుటీడీపీ నాయకులు వెల్లడి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలో నడిబొడ్డున సోమప్ప సర్కిల్ పేరు మారుస్తున్నారన్న అపోహాలు ప్రజలు నమ్మవద్దని, సోమప్ప సర్కిల్ పేరు అసలు మారదని, సోమప్ప సర్కిల్ వద్ద 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు ఆలోచన చేశారని దాన్ని కోనేరు నాగేంద్ర ప్రసాద్ వక్రీకరిస్తూ, జాతీయ జెండాను పెడితే సోమప్ప సర్కిల్ పోతుందని మాట్లాడడం అవివేకంగా ఉందని టీడీపీ పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, చేనేత టీడీపీ నాయకులు దామా నరసింహులు, టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ బండా నరసప్ప, నాయకులు మీనప్ప, ఈరన్న, బుగిడె నాగరాజు, కామర్తి మహేష్, హరి, బీమేష్ లు పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు నడిబొడ్డున సోమప్ప సర్కిల్ పేరు ప్రసిద్ధి చెందింది, ఎమ్మిగనూరు మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ కావడం పట్ల సుందరీకరణలో భాగంగా అనేక మార్పులు, చేర్పులు జరుగు తున్నాయన్నారు. ఎన్ని తరాలు వచ్చిన సోమప్ప గారి పేరు మర్చిపోయే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఎమ్మిగనూరు కోస్గి పంచాయతీ పరిధిలో ఉంటే దాన్ని రప్పించిన మాచాని సోమప్ప, అలాగే మున్సిపాలిటీని అభివృద్ధి చేశారు, వైడబ్యూసిఎస్, టౌన్ బ్యాంకు, స్పిన్నింగ్ మిల్లు, వివర్స్ కాలనీ వంటిది స్థాపించిన వ్యక్తి సోమప్పను మర్చిపోవడం సాధ్యం కాదన్నారు. దుబాయ్ లో కూడా ట్రాన్స్ పోర్ట్ నడిపిన వ్యక్తి సోమప్ప కు పద్మశ్రీ అవార్డు వచ్చిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డికు వివర్స్ ఉన్న పట్టు, ఆదరణ ను ఓర్వలేక దూరం చేయాలనీ కుట్రకు పన్నుతున్నారని మండిపడ్డారు. కోనేరు కులాల మధ్య చిచ్చు పెట్టడమే పనిగా పెట్టుకున్నాడని, టీడీపీకి చేనేతలను దూరం చేయాలనీ ఎన్ని ప్రయత్నాలు చేసిన సాధ్యం కానీ పని, చేనేతలవైపు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అండగా ఉన్నారని స్పష్టం చేశారు. విభేదాలు సృష్టించడమే కోనేరు పనిగా పెట్టుకున్నారని, ప్రజలు కోనేరు లాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు కోరారు. జాతీయ జెండా ఎక్కడైనా నడిబొడ్డున పెడుతారని, హైదరాబాద్ లో గోల్కొండలో పెడితే గోల్కొండ ప్రాధాన్యత తగ్గిందా అంటి ప్రశ్నించారు. ఎమ్మిగనూరుని అభివృద్ధి చేసింది సోమప్ప ఆ తరువాత బీవీ మోహన్ రెడ్డి అని గుర్తు చేశారు. జాతీయ జెండా పెడితే మాత్రాన సోమప్ప సర్కిల్ పేరు కనుమరుగ కాదు.. కేవలం కొందరూ గిట్టని వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారి ప్రచారాలను నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చేనేత నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబునాయుడితోనే సాధ్యం

## పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

**పత్తికొండ / తుగ్గలి:నూర్ :(ఉదయం న్యూస్)**

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని నియోజవర్గం ఎమ్మెల్యే కే ఈ శాంబాబు అన్నారు అన్నారు. గురువారం వారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలతో మమేకమయ్యే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ను తుగ్గలి మండలం రాతన గ్రామంలో టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ చౌదరి ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజవర్గం ఎమ్మెల్యే కె శ్యాంబాబు, తుగ్గలి నాగేంద్ర, పాల్గొని కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించడం జరిగింది. అంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

ప్రభు త్వం అమలు చేయబోయే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నియోజకవర్గానికి అన్నా క్యాంటీన్లు, యువతకు ఉద్యోగ అవకా శాలు గురించి ప్రజలకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో. రాతన కొత్తూరు, రాతన గ్రామం టిడిపి నాయకులు పాల్గొన్నారు

# జియోమైసోర్ సంస్థ మైనింగ్ లో అవకతవకలు

**పత్తికొండ/తుగ్గలి:ఉదయం న్యూస్:**



జియోమైసోర్ సంస్థ మైనింగ్ తవ్వకాలలో అవకతవకలు జరుగుతున్నట్లు స్థానిక ఆర్డీఓ భరత్ నాయక్ పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు గురువారం రోజున స్థానిక ఆర్డిఓ కార్యాలయం నందు రిమైండర్ నోట్ అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు ఆర్డీవో తో మాట్లాడుతూ మూడు నెలల క్రితం కూడా పలు అంశాల పైన చర్యలు చేపట్టాలని కోరగా వారు కొంత సమయం అడిగారు అని చేపట్టిన చర్యలు పైన నివేదిక ఇవ్వాలని అడగడం జరిగింది. జొన్నగిరి ప్రాంతంలోని బంగారు గనుల తవ్వకాల్లో జియోమైసోర్ సంస్థ తీరుపై పత్తికొండ కాంగ్రెస్ కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని గతంలో ప్రభుత్వం ఇచ్చిన 75% స్థానికులకు ఉద్యోగ అవకాశాల హామీ పూర్తిగా విఫలమైందని, బొల్లవానిపల్లి,ఉపర్లపల్లి,జొన్నగిరి ప్రాంతాల్లో భూస్వాధీనం,నష్టపరిహారం వ్యవహారాల్లో అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయని,తవ్వక కార్యకలాపాల వలన తాగునీటి కాలుష్యం,గ్రామాల రహదారి పరిస్థితుల దెబ్బతినడం,కార్మికులకు వైద్య సదుపాయాల లేమి వంటి సమస్యలు తీవ్రంగా కలుగజేస్తున్నాయి అని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా, సౌతాఫ్రికా నుండి మైనింగ్ నిపుణులతో సంద్రించినప్పుడు పర్యావరణ పరిరక్షణ చర్యలు,తవ్వక ప్రాంతాల పునర్వికాసం,గ్రీన్ ప్యాచ్ అభివృద్ధి, ఫారెస్ట్ అనుమతుల ప్రక్రియల్లో పారదర్శకత లేకపోవడంపై తీవ్ర సందేహాలు తలెత్తాయని,స్థానిక సబ్ కాంట్రాక్టర్ కు ప్రాధాన్యం ఇవ్వకుండా బయట కంపెనీలకు అప్పగించడం వల్ల ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి పక్కదారి పడుతోందని అన్నారు.సమస్యలపై ప్రభుత్వం మరియు జియోమైసోర్ సంస్థ తక్షణ స్పందన ఇవ్వకపోతే,ఈ విషయాన్ని లోకాయుక్త,హైకోర్టు దృష్టికి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని,ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ సమష్టిగా పోరాడుతుంది అని పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ క్రాంతి నాయుడు తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారికి రెడ్యం సోదరులు సన్మానం

**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**



వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి గా తన నియకమనికి సకరించినమైదుకూరు మాజీ ఎమ్మెల్యేశెట్టిపల్లె రఘురామిరెడ్డి గారిని ప్రొద్దుటూరు లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు,శాలువతో వై.యస్. ఆర్.సిపి రాష్ట్ర కార్యదర్శిరెడ్యం వెంకట సుబ్బారెడ్డి,కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్ర శేఖర్ రెడ్డిలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెడ్యం వెంకసుబ్బారెడ్డి మాట్లాడుతూ తన పై నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు.
అలాగే పార్టీ కోసం నా శయ శక్తులు శ్రమించి కష్టపడి పార్టీకి సేవలు అందిస్తాను అని ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఖాజీపేట మండల కన్వీనర్ మురళీమోహన్ రెడ్డి గారు,జిల్లా కార్యదర్శి పి.వి రాఘవరెడ్డి గారు,కె.సి.కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ డి.యల్.శ్రీనివాసులురెడ్డి గారు,మండల నాయకులు శెట్టిపల్లె సిద్దారెడ్డి గారు,జిల్లా బి.సి.సెల్ కార్యదర్శి బత్తల సుబ్బారాయుడు గారు,మండల నాయకులు మల్లె ఓబయ్య యాదవ్ గారు ముత్తూరు రమణ, ఏటూరు సర్పంచ్, చినరెడ్డి ,చెమ్ముళ్లపల్లి సర్పంచ్ బుజ్జి, మీడితురు సర్పంచ్ చంద్ర వెంకటయ్య , సుబ్బారాయుడు యాదవ్,మాజీ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి,మద్దిక నాగేశ్వర్ రెడ్డి,రెడ్యం నాగేశ్వర్ రెడ్డి,ఇండ్ల వెంకట్ రెడ్డి,తిప్పాయపల్లె సుబ్బరెడ్డి, వేమారెడ్డి,కాటయ్య గారి ,నాగసుబ్బారెడ్డి,సుబ్బారాయుడు చిన్న మరియు మండల నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూభారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అన్నారు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

గురువారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి సి సి ఎల్ ఎ లోకేష్ కుమార్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో భూభారతి రెవెన్యూ దరఖాస్తుల అంశంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడుతూ



భూ భారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. భూభారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. హైకోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాదాబైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు స్పందిస్తూ భూభారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసి, విచారణ పూర్తయిన వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నట్లు తెలియజేశారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి సెక్షన్ సూపరింటెంట్ మదన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 33వార్డులో సి.సి.రోడ్ల నిర్మాణం నిరంజన్ రెడ్డి హయాములో మంజూరు అయిన TUFIDC నిధులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

అబద్దాల కాంగ్రెస్ నాయకులకు ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారు. ఉంగ్లం. తిరుమల్ మాజీ కౌన్సిలర్. గౌరవ నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు ఈరోజు పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో 33వార్డు పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉంగ్లం. తిరుమల్ మాట్లాడుతూ 33వార్డ్ సమగ్ర అభివృద్ధి నిరంజన్ రెడ్డి సాధించిన తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ దేవలప్మెంట్ నిధులు నుండి జరుగుతున్నాయని అన్నారు. %TUFIDC% నిధుల ద్వారా మంజూరైన 50 కోట్లలో 33 వ వార్డుకు దాదాపు రెండు కోట్ల అభివృద్ధి పనులకై ప్రతిపాదనలు తయారుచేసి పంపితే మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మంజూరు చేయించడం జరిగింది అని రిలయన్స్ మార్ట్ పక్కన నుండి ఆహా హోటల్ వరకు సిసి రోడ్డు మరియు మురుగు కాలువలు విజయసాయి నోటరీ న్యాయవాది ఇంటి నుండి బండారు బావి వరకు మరియు



వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆర్చి నుండి గేట్ వరకు మరియు గుడి ముందు భాగం వెనుక భాగం గల సిసి రోడ్లు మురుగు కాలవల నిర్మాణం అభివృద్ధి పనులకు గత కొన్ని నెలల కిందనే కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించడం జరిగింది అన్నారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు నిధులు ఎమ్మెల్యే గారిని అడిగి ప్రత్యేకంగా నిధులు తెచ్చామని అబద్ధపు మాటలు చెప్పి మరోసారి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు ఇప్పటికే ఆరు గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ మరోసారి అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు తెలియజేస్తూ వార్డు పర్యటన చేయడం జరిగింది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం ,దివ్యాంగులకు 6000,నిరుద్యోగ భృతి 3000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థినిలకు స్కూటీలు ఏమైనాయని ప్రశ్నించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,ప్రధాన కార్యదర్శి గంధం. పరంజ్యోతి,నందిమల్ల.అశోక్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి,గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి,ఇమ్రాన్,స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,నందిమల్ల.రమేష్,సునీల్ వాల్మీకి, జె.శ్రీనివాసులు,యుగంధర్ రెడ్డి,
వార్డ్ నాయకులు శింగనమోని.రాము,వేణు రెడ్డి,ఎం.రామ్ రెడ్డి,కడెం.శేఖర్,జి. ఎన్.శ్రీను, ఎం.సత్యనారాయణ, బీచుపల్లి సాగర్,రాజు,దండు.యాదగిరి,దండు.శ్రీను, దండు.చంద్రయ్య,వెంకటేష్,తాత రాము ,యూత్ అధ్యక్షులు రమేష్ యాదవ్,వంశీ,మహేష్,తిరుపతి,అజయ్,
పట్టణ నాయకులు అనపటి.రాము, మునికుమార్,బొడ్డుపల్లి.సతీష్,నందిమల్ల.సబ్బ,నందిమల్ల.రవి,సుగూర్.వెంకటేష్, ఎం.డి.మహబూబ్, శిరీవాటి. శంకర్ ,వజ్రాల .రమేష్, ఎరుకల.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాస కళ్యాణం పై మా అనుమతి కోరలేదు...

**దివంగత మఠాధిపతి భార్య మారుతి మహాలక్ష్మి**

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం గురించి ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ గారు మా అనుమతి కోరలేదనీ, కుటుంబ సభ్యులందరూ నిర్ణయం తీసుకున్నారనేది అబద్ధమని పూర్వ మఠాధిపతులు శ్రీ వీర భోగ వసంత వేంకటేశ్వర స్వామి వారి ధర్మపత్ని మారుతి మహాలక్ష్మి గారు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు . 2.7.2025తేదీన నాకు పంపిన లెటర్ లో మఠం అర్చకులు, ఆధ్వర్యులు నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 9.7.2025 తేదీ న ప్రెస్ కి పంపిన ప్రచురణార్థంలో అర్చకులు, ఆధ్వర్యులు, కుటుంబ సభ్యులందరూ నిర్ణయం తీసుకున్నట్లు ఫిట్ పర్సన్ తెలిపారు. గురుపత్ని మాత్రం నా అనుమతి అసలు కోరలేదని, మాకు లెటర్ పంపే నాటికి హైకోర్టు స్టేటస్ కొ ఇచ్చి ఉన్నదని, కావున నేను అనుమతివ్వలేదని పత్రికా ప్రకటన ద్వారా చెప్పారు.మాకు పంపిన లెటర్ %ఆ% ప్రెస్ కి ఇచ్చిన ప్రకటనలో విషయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని గురుపత్ని గారుచెప్పారు. అర్చకులు, ఆధ్వర్యులు కేవలం మఠం ఉద్యోగులు, వారికి మఠంలో ఏ విధమైన నిర్ణయాలు తీసుకునే అధికారం లేదనీ చెప్తూ, నారాయణ దీక్షితులు



వర్సెస్ స్టేట్ ఆఫ్ ఏపీ కేసులో గౌరవ సుప్రీంకోర్టు అర్చకులు కేవలం ఉద్యోగులనీ, వారి బాధ్యతలు మతపరమైన ధార్మిక విషయాలు కావని స్పష్టంగా చెప్పడం జరిగిందనీ, అలానే గౌరవ సుప్రీం కోర్టు, పన్నాలాల్ బన్సీలాల్ పిట్టి వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, కేసులో గౌరవ సుప్రీంకోర్టు ఆధ్యాత్మిక విషయాలలో మఠం సంబంధ వ్యవహారాలలో సెక్యులర్ అథారిటీకి, మరే ఇతర ఉద్యోగికి ఏ విధమైన అధికారం లేదని స్పష్టంగా చెప్పడం జరిగిందనే గురుపత్ని చెప్పారు.

అర్చకులు %ఆ% ఆధ్వర్యులు కేవలం ఉద్యోగస్తులు మాత్రమేనని, వారి నియామకంలో పూర్వ మఠాధిపతులు వారికి గతంలో ఎప్పుడూ లేని కొత్త ఆధ్యాత్మిక కార్యక్రమాలు రూపొందించుటకు కానీ, నిర్వహించుటకు కానీ ఏ విధమైన అధికారం ఇవ్వలేదని చెప్పారు.

వారికి లేని అధికారంతో అర్చకులు %ఆ% ఆధ్వర్యులు చేసే నిర్ణయాలు అమలు చేసే బాధ్యతలు ఫిట్ పర్సన్ గారికి కానీ, మరే ఇతర మఠం ఉద్యోగికి కానీ లేవనీ, ఫిట్ పర్సన్ గారు,
మా అనుమతి తీసుకోకుండా, మాకు వారు ఎలా నిర్ణయాలు తీసుకున్నారనే విషయం గురించి కనీస సమాచారం ఇవ్వకుండా, మేము నిర్ణయం తీసుకున్నామని, పత్రిక ప్రకటనలు ఇవ్వడం తగదని చెప్తూ, ఫిట్ పర్సన్ గారి కూడా, మఠం యొక్క ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్ణయం చేసే అధికారం లేదని భక్తులకు శిష్యులకు ఈ ప్రకటన ద్వారా తెలియచేస్తున్నట్టు గురుపత్ని చెప్పారు. మా యొక్క రాతపూర్వక అనుమతి లేకుండా, కుటుంబ సభ్యులు అందరూ నిర్ణయం చేసినట్టుగా విడుదల చేసిన ఆ ప్రకటనతో, నాకు, పూర్వపు మఠాధిపతులతో నామినేట్ కాబడిన గోవిందస్వామికి మరియు వరదరాజస్వామికి ఎలాంటి సంబంధం లేదని ఈ ప్రకట ద్వారా మారుతి మహాలక్ష్మి గారు తెలియచేసారు.



# సమకాలీన పరిస్థితుల పట్ల సమగ్ర అవగాహన సమర్ధ నాయకులు కె.టి.ఆర్

**ఉదయం న్యూస్ వనపర్తి**

మాజీ మంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల.తారక రామారావు జన్మదిన వేడుకలు బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కార్యకర్తల హర్షధ్వానాలతో కె.టి.ఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమకాలీన పరిస్థితుల పట్ల సమగ్ర అవగాహన కలిగిన నాయకుడు కె.టి.ఆర్ అని ప్రశంసించారు. సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజల సమస్యలను ఎండగడుతూ నేటి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కె.టి.ఆర్ గారు భవిష్యత్తు తెలంగాణ నాయకుడని స్పష్టం చేశారు. కె.టి.ఆర్ పేరిట ప్రత్యేక పూజలు. మాజీ కౌన్సిలర్ ఉంగ్లం. తిరుమల్ ఆధ్వర్యములో స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయములో కె.టి.ఆర్ కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అర్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి కె.టి.ఆర్ ని దీవించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం.పరంజ్యోతి మాట్లాడుతూ కె.టి.ఆర్ భవిష్యత్తు తెలంగాణకు,పార్టీకి,నాయకులకు,కార్యకర్తలకు రక్షగా ఉండి ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమములో మాజీ కౌన్సిలర్స్, నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొని కె.టి.ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బాబు సూరికి మోసం గ్యారంటీ

## హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చారు


**మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి**





బాబు షూరీటి మోసం గ్యారంటీ" చంద్రబాబు మ్యానిఫెస్టో నిజాలు గుర్తుకు తెస్తూ... ఎన్నికల సమయంలో అలివి కానీ హామీలు ఇచ్చారు అధికారంలోకి వచ్చారు ఇప్పుడు ప్రజల నెత్తిన కూర్చో టోపీ పెట్టారు. దువ్వూరు మండలం కృష్ణంపల్లి గ్రామం,లో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారు మాట్లాడారు.
జగన్ గారి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పథకాలు పార్టీలు చూడకుండా ఇచ్చే వారు అని,నేడు ఆ పథకాలు లేవు అని మైదుకూరు నియోజవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లె రఘురామి రెడ్డి గారిదగ్గర ఆవేదన వ్యక్తం చేసిన దువ్వూరు మండలం కృష్ణం పల్లె గ్రామ ప్రజలందరూ ముక్తకంఠంతో తెలిపారు. జగన్ గారు ప్రభుత్వంలో లిక్కర్ షాపులు మండలానికి ఒకటుంటే, నేడు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఉన్నాయని, రేషన్ వాహనాలలో రేషన్ డెలివరీ జగన్ గారి ప్రభుత్వం ఇచ్చినట్టుగా నేడు కూటమి ప్రభుత్వంలో , ఇంటి దగ్గరికి మద్యాన్ని సరఫరా చేస్తున్నారని, దీనివలన ఎంతోమంది మహిళలు ,వితంతువులుగా మారుతున్నారని, ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, నాడు జగన్మోహన్ రెడ్డి గారు రైతు భరోసా, ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా మొదలగు పథకాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవని నేడు 14 నెలల కాలంలో అలాంటివి ఒక పథకం కూడా ప్రవేశపెట్టకుండా లక్ష అరవై వేల కోట్ల రూపాయలను అప్పుగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు....ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్రెడ్డి గారుఎంపీపీ కాణాల జయ చంద్రారెడ్డి, జడ్పిటిసి మేరవ కృష్ణయ్య, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇరగమ్ రెడ్డి శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోపిరెడ్డి బాబు, నియోజవర్గ యూత్ కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, ఉప సర్పంచ్ యేమిరెడ్డి రెడ్డి ఎల్లారెడ్డి, ఎంపీటీసీ పాపా, మండల సీనియర్ నాయకులు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఫ్లాపుల్లో అండగా నిలబడిన స్నేహితుడు



"కెరీర్ ఆరంభంలో వరుస విజయాలొచ్చాయి. కానీ ఒక తప్పు వల్ల ఓ ఫ్లాప్ వచ్చింది. ఆ వెంటనే సినిమాలపై గ్రిప్ కోల్పోయాను. అప్పట్లో త్రివిక్రమ్ శ్రీనివాస్ అండగా నిలిచాడు. అప్పటివరకు ఆయనెవరూ కూడా నాకు తెలీదు. సక్సెస్‌లో చాలామంది చేరుతారు. కానీ ఫెయి ల్యూర్‌లో తోడుగా నిలిచిన నా ఆత్మబంధువు త్రివిక్రమ్," అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. "పెద్ద డైరెక్టర్లు లేని కారణంగా ఎక్కువగా రీమేక్‌లే చేశా. నన్ను నమ్మిన వారిని కాపాడుకోవాలంటే డబ్బు అవసరం. అందుకే ఆ నిర్ణయం తీసుకున్నా," అని తెలిపారు.

కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునేవాడే అసలైన స్నేహితుడు.. త్రివిక్రమ్ తనకు దేవుడిచ్చిన ఫ్రెండ్ అని అన్నారు పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్. హైదరాబాద్‌లో నిర్వహించిన 'హరిహర వీరమల్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తన సినీ కెరీర్ గురించి, పడిన కష్టాల గురించి చెబుతూ పవన్ ఎమోషనల్ అయ్యారు. 'కెరీర్ మొదట్లోనే వరుసగా హిట్లు కొట్టాను. ఆ సమయంలో నేను ఓ తప్పు చేయడం వల్ల ఫ్లాప్ వచ్చింది. దీంతో సినిమాలపై గ్రిప్ కోల్పోయా. ఎలాంటి స్క్రిప్ట్ ఎంచుకోవాలో అర్థం కాలేదు. అప్పుడు నాకు అండగా నిలబడ్డాడు త్రివిక్రమ్ శ్రీనివాస్ . అప్పటివరకు తానెవరో కూడా నాకు తెలీదు. కానీ నా కోసం అండగా నిలబడి 'జల్సా' తీశాడు. దీంతో నేను మళ్లీ పుంజుకోగలిగాను. సక్సెస్‌లో ఉన్నప్పుడు ఎవరైనా వెతుక్కుంటూ వస్తారు. కానీ అపజయాల్లో నన్ను వెతుక్కుంటూ వచ్చిన నా మిత్రుడు, ఆత్మబంధువు త్రివిక్రమ్ శ్రీనివాస్. నాకు పెద్ద డైరెక్టర్లు లేరు. అందుకే నేను ఎక్కువగా రీమేక్ సినిమాలు చేస్తున్నాను. కొత్త సినిమాలు చేసి ఒకవేళ ఫ్లాప్ అయితే నన్ను నమ్ముకున్న వారి పరిస్థితి ఏంటి అని ఆలోచిస్తా. నా పార్టీని నడపాలి. కుటుంబాన్ని పోషించాలి. నిర్మాతలను కాపాడుకోవాలి. ఇన్నీ చేయాలంటే దానికి డబ్బులు కావాలి. రీమేక్‌లు చేస్తే ఎంతో కొంత డబ్బులు కచ్చితంగా వస్తాయని వాటిని చేశా' అని భావోద్వేగంగా ప్రసంగించారు పవన్ కళ్యాణ్. 'సినీ ఇండస్ట్రీకి వచ్చి సుమారు 30 ఏళ్లు అయిపోయింది. నాకు వయసు పెరిగిందేమో గానీ గుండెల్లో చేవ మాత్రం అలాగే ఉంది. 'గబ్బర్‌సింగ్' టైమ్ అన్నా ఒక్క హిట్టు ఇవ్వమని ఓ ఫ్యాన్ రిక్వెస్ట్ చేశాడు. అప్పుడు హరీశ్ శంకర్ వల్ల ఆ కోరిక తీరింది. 'హరిహర వీరమల్లు' కూడా చాలా క్లిష్టమైన టైమ్‌లో చేశాను. 'జానీ' ఫెయిల్ అయినప్పుడు కూడా ఫ్యాన్స్ నన్ను వదిలిపెట్ట లేదు. నేనెప్పుడూ బంధాలకే విలువ ఇస్తాను. కానీ ఇప్పుడు అన్ని బంధాలు ఆర్థికంగానే ముడిపడి ఉన్నాయి. నాకు ప్రధానితో కూడా చనువు ఉంది. అలాగని డబ్బులు రావు కదా. రికార్డులు కొట్టాలని నేను సినిమాల్లోకి రాలేదు. అసలు నటన నా లక్ష్యమే కాదు. సాధారణ వ్యక్తిగా జీవించాలన్నది నా కోరిక. కానీ అలా జరగలేదు. దీనికి నా అభిమానులే కార ణం. నా గుండె ల్లో అభిమానులు తప్ప ఎవరూ లేరు.' అన్నారు పవన్ కళ్యాణ్



'హరిహర వీరమల్లు' విడుదల సందర్భంగా డైరెక్టర్ క్రిష్ భావోద్వేగంగా స్పందించారు. "వీరమల్లు నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో వస్తోంది. ఈ ప్రయాణం పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్ల అండతోనే సాధ్యమైంది," అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. చిత్రంలో తొలుత దర్శకుడిగా ఉన్న క్రిష్ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండటంతో తప్పుకున్న సంగతి తెలిసిందే. పవన్ తాజా ఈవెంట్లో క్రిష్‌ను మెచ్చుకోగా, క్రిష్ కూడా హుందాగా స్పందించడం పరిశ్రమలో పాజిటివ్ మూడ్‌కు ఉదాహరణగా నిలిచింది.

పవన్ కళ్యాణ్ , నిధి అగర్వాల్ జంటగా ఏఎం రత్నం నిర్మాణంలో తెరకెక్కిన ' హరిహర వీరమల్లు ' చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఐదేళ్లుగా సెట్స్ మీదున్న ఈ చిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని జులై 24న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం ఉదయం ప్రెస్‌మీట్, సాయంత్రం శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడిపై ప్రశంసలు కురిపించారు. 'క్రిష్ ఈ స్క్రిప్ట్ నాకు వినిపించినప్పుడే ఇది చాలా లోతైనదని అర్థమైంది. కృష్ణా తీరంలో దొరికిన కోహినూర్ వజ్రం హైదరాబాద్ సుల్తానుల దగ్గరికి ఎలా వచ్చింది.. ఆ తర్వాత దాని ప్రయాణం ఎటు కొనసాగింది అన్న నేపథ్యంలో జరిగే కథ ఇది. క్రిష్ జాగర్లమూడి మంచి కాన్సెప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. అందుకు ఆయన్ని అభినందించి తీరాలి' అంటూ పవన్ మాట్లాడారు. ప్రీ రిలీజ్ ఈవెంట్లోనూ ఆయన క్రిష్ ప్రస్తావన తీసుకొచ్చి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా తాజాగా క్రిష్ జాగర్లమూడి 'హరిహర వీరమల్లు' చిత్రంపై స్పందిస్తూ సుదీర్ఘ పోస్టు పెట్టారు. "వీరమల్లు' ఇప్పుడు ప్రపంచంలోకి అడుగుపెడుతోంది. నిశ్శబ్దంగా కాదు.. సంకల్పంతో. ప్రతి ఫ్రేమ్ వెనుకా చరిత్ర ప్రాధాన్యత, జ్వలించే అభిమానం ఉంది. ఈ ప్రయాణం ఆత్మతో కూడిన ఇద్దరు మహానుభావుల కారణంగానే సాధ్యమైంది. పవన్ కళ్యాణ్ గారు ఓ అసాధారణ శక్తి. సాధారణంగా కెమెరాలు పట్టలేని అగ్ని ఆయనలో ఉంది. ఆ శక్తికి మూలం ఓ సంకల్పం. ఆ అంకిత భావమే 'హరిహర వీరమల్లు'కి శరీరాన్ని, ఆత్మను ఇచ్చింది. ఈ చిత్రానికి ఊపిరి ఇచ్చింది ఆయనే. ఇక ఏ.ఎం. రత్నం గారు భారతీయ సినిమాకి కొన్ని గొప్ప అనుభవాలను అందించిన ఆర్కిటెక్ట్. భారీగా ఆలోచించడం, గందరగోళానికి గురికాకపోవడం, విశ్వాసంతో సినిమాల్నినిర్మించడం.. ఇవన్నీ ఆయనలోని సుగుణాలు. 'హరిహర వీరమల్లు' ఈరోజు ఈ స్థాయికి రావడానికి ఆయనే కారణం. ఈ సినిమాకు డైరెక్టర్‌గానే కాకుండా ఓ చరిత్ర పరిశోధకుడిగా, నమ్మలేని నిజాల్ని తవ్వితీసే సాధకుడిలా, ఓ ప్రపంచాన్ని నిర్మించాలన్న కలతో ముందగుడు వేసేవాడిగా, వినోదాన్ని, విజ్ఞానాన్ని సమకూర్చే సినిమా మీద నమ్మకం ఉన్నవాడిగా నాకొక పెద్ద యుద్ధాన్నే పరిచయం చేసింది. 'హరిహర వీరమల్లు' రిలీజ్ సందర్భంగా ఇద్దరు లెజెండ్స్ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నం గార్లకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అంటూ క్రిష్ జాగర్లమూడి పేర్కొన్నారు.

సాధారణంగా సినిమాల నుంచి డైరెక్టర్ గానీ నటీనటులు గానీ మధ్యలో తప్పుకుంటే ఎదుటివారిపై విమర్శలు చేస్తూ రచ్చకీడుస్తుంటారు. అయితే 'హరిహర వీరమల్లు' విషయంలో మాత్రం ఇలా జరగకపోవడం ఆసక్తికరంగా మారింది. ప్రాజెక్టు ఆలస్యం అవుతోందన్న కారణంగా క్రిష్ మధ్యలోనే తప్పుకుని అనుష్కతో 'ఘాటి' చిత్రాన్ని తెరకెక్కించారు. దీంతో ఆయన స్థానంలో ఏఎం రత్నం కుమారుడు జ్యోతికృష్ణ డైరెక్షన్ బాధ్యతలు చేపట్టి 'వీరమల్లు' చిత్రాన్ని పూర్తిచేశారు. పవన్ తాజాగా ఈవెంట్లో మాట్లాడుతూ క్రిష్‌పై ప్రశంసలు కురిపించగా.. ఆయన కూడా అంతే హుందాగా వ్యవహరిస్తూ పవన్ కళ్యాణ్, ఏఎం రత్నంపై ప్రశంసలు కురిపిస్తూ పోస్టు పెట్టారు.

## యుద్ధమే చేశా..



# ఓటీటీలోకి వచ్చేస్తోన్న 'కన్నప్ప'

'కన్నప్ప' ప్రమోషన్లలో ఓటీటీ డీల్‌ను రిజెక్ట్ చేశానని ప్రకటించిన మంచు విష్ణు.. ఇప్పుడు యూటర్న్ తీసుకున్నట్టు కనిపిస్తోంది. జూన్ 27న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం.. జూలై 25న అంటే నెల రోజులు కూడా పూర్తవకముందే అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు సిద్ధమవుతోంది. ప్రారంభంలో 10 వారాల తర్వాతే ఓటీటీలో విడుద ల చేస్తామన్న విష్ణు నిర్ణయాన్ని అప్పట్లో అంతా ప్రశంసిం చారు. కానీ థియేటర్లలో చిత్రం ఆడకపోవడంతో మనసు మార్చుకున్న ట్టు అర్థమవుతోంది. ఈవిషయంపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.

మంచు విష్ణు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించి నటించిన ' కన్నప్ప ' చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మోహన్‌బాబు, శరత్ కుమార్, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మధుబాల తదితర స్టార్లు నటించడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలే ఉన్నాయి. అందుకు తగినట్లుగానే తొలిరోజు కాస్త మంచి కలెక్షన్లే రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు నుంచే చతికిలపడిపోయింది. దీనికంటే వారం రోజుల ముందు రిలీజైన 'కుబేర' కంటే తక్కువగా డే కలెక్షన్లలో ఢీలా పడిపోయింది. ఈ సినిమాని లేపాలని విష్ణు, మోహన్‌బాబు ఎంత ప్రయత్నించినా సాధ్యం కాలేదు. చివరికి సాధువుల కోసం ప్రత్యేక షో వేయించి వాళ్లు చెప్పిన టాక్‌ని ప్రచారం చేసుకున్నా ఈ చిత్రాన్ని ప్రేక్షకులు పట్టించుకోలేదు. సుమారు రూ.200 కోట్లతో తెరకెక్కించిన ఈ చిత్రం కనీసం రూ.50 కోట్లు కూడా రాబట్టలేకపోయింది.

ఈ చిత్ర ప్రమోషన్లలో మంచు విష్ణు మాట్లాడుతూ.. 'కన్నప్ప'కు ఓటీటీ డీల్ వస్తే తాను రిజెక్ట్ చేశానని తెలిపారు. థియేటర్లో రిలీజైన 10 వారాల తర్వాతే ఓటీటీలోకి వచ్చేలా డీల్ చేసుకుంటామన్నారు. దీంతో అప్పట్లో విష్ణు ధైర్యాన్ని పలువురు కొనియాడారు. ఓటీటీల విషయంలో విష్ణు తీసుకున్న నిర్ణయం కరెక్టని అన్నారు. తీరా థియేటర్లలో 'కన్నప్ప' తేడా కొట్టేసరికి విష్ణు కూడా మనసు మార్చుకున్నారు. జూన్ 27న రిలీజైన ఈ చిత్రం జులై 25న అమెజాన్ ప్రైమ్‌లోకి వచ్చేస్తోంది. నెల రోజులు తిరగకముందే ఈ సినిమా ఓటీటీలోకి రావడం చర్చనీయాంశమైంది. అయితే దీనిపై 'కన్నప్ప' మేకర్స్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై మంచు మోహన్ బాబు, మంచు విష్ణు కలిసి 'కన్నప్ప' చిత్రాన్ని నిర్మించారు మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ దీనికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్నీ ఈ చిత్రంపై అంచనాలు పెంచాయి. ముఖ్యంగా ప్రభాస్ 'రుద్ర' అనే పాత్రలో నటించడంతో దీనిపై అంచనాలు భారీగా నెలకొన్నాయి. అయితే వాటిని నిలబెట్టుకోవడంలో ఈ చిత్రం విఫలమైంది. 'తిన్నడు' కథకి అనవసర హంగులు జతచేసి కథని పక్కదారి పట్టించారని, తొలి భాగంలో మితిమీరిన రొమాన్స్ చిరాకు తెప్పించిందని, భక్తి కథని కాస్తా రక్తి కథగా మార్చేశారని నెటిజన్లు మండిపడ్డారు.



# గుర్తుపట్టలేనంతగా మారిపోయిన బోల్డ్ బ్యూటీ..

బోల్డ్ ఫ్యాషన్‌తో ఎప్పుడూ వార్తల్లో ఉండే ఉర్ఫీ జావేద్ ఇప్పుడు ఓ డిఫరెంట్ ట్రాన్స్ఫర్మేషన్‌తో వార్తల్లోకెక్కారు. గతంలో వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ తప్పుగా ఉన్నాయని గుర్తించి, వాటిని డిస్సాల్వ్ చేయించుకుంది. ఈ ప్రక్రియ బాధాకరమైనదైనా, సహజంగా మారాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మంచి డాక్టర్‌ని వెతకడం సంప్రదించడం చాలా ముఖ్యమని.. మోసపూరిత క్లినిక్స్‌కి వెళ్లొద్దని సూచించారు. ఉర్ఫీ గుర్తుపట్టలేనంతగా మారిపోయినా, తన ధైర్యం పట్ల నెటిజన్ల ప్రశంసలు అందుకుంటోంది. ఉర్ఫీకి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిత్ర విచిత్రమైన కాస్ట్యూమ్స్ ధరిస్తూ జనాల్లో ఎలాంటి జంకు లేకుండా తిరుగుతూ సెలబ్రెటీ అయిపోయింది బాలీవుడ్ బ్యూటీ ఉర్ఫీ జావేద్ . హిందీ బిగ్‌బాస్ ద్వారా ఫేమస్ అయిన ఈ మధ్యప్రదేశ్ అమ్మాయి ధరించే వెరైటీ దుస్తులకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె వేసుకునే కాస్ట్యూమ్స్ చూస్తే అసలు ఇలాంటివి కూడా వేసుకుంటారా అనిపించకమానదు. తన గురించి ఎవరేమనుకున్నా పట్టించుకోకుండా తనకు నచ్చిందే చేస్తుంది, నచ్చినట్లు ఉంటుంది. శ్రీశ్రీ.. కాదేదీ కవితకు అనర్హం అంటే.. ఉర్ఫీ మాత్రం కాదేదీ డ్రెస్‌కు అనర్హం అంటూ తన పంథాలో సాగిపోతుంటుంది. తన అందాలతో రెచ్చిపోతూ కుర్రకారును అలరించే ఉర్ఫీ.. తాజాగా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. తన లిప్ ఫిల్లర్ రిమూవల్ సమయంలో తీసిన వీడియోను షేర్ చేయగా అందులో అందవిహీనంగా కనిపిస్తోంది. మొహమంతా ఉబ్బిపోయి గుర్తుపట్టలేని విధంగా మారిపోయిది. ఉర్ఫీ జావేద్ 9ఏళ్ల క్రితం లిప్ ఫిల్లర్స్‌ని ట్రై చేసింది. అది బెడిసికొట్టడంతో పెదాలు దారుణంగా మారిపోయింది. తాజాగా వాటిని మరో డాక్టర్ సాయంతో తీసివేయిం చుకుంది. ఇందుకు సంబంధించిన వీడియోను ఉర్ఫీ ఇన్‌స్టాలో షేర్ చేస్తూ 'ఇది ఫిల్టర్ కాదు' అంటూ క్యాప్షన్ ఇవ్వగా తెగ వైరల్ అయింది. అందులో కనిపించిన ఉర్ఫీ పూర్తిగా మారిపోయిన రూపంలో కనిపించింది. ఆమెని చూసిన వాళ్లు గుర్తుపట్టలేకపోయారు. ఇదే విషయాన్ని ఆమె స్పష్టం చేస్తూ తన ముఖానికి వేసుకున్న ఫేస్ ఫిల్లర్స్ వల్ల అసహజంగా మారిపోయానని, అవి తప్పుగా వేశారని గుర్తించి ఇప్పుడు తొలగించుకున్నానని చెప్పింది.

'ఫిల్లర్స్ డిస్సాల్వ్ చేయడం ఎంత బాధాకరమో అంతే అవసరం కూడా. ఇది చాలా బాధతో కూడిన ప్రక్రియ. అయినా సరే మళ్లీ సహజంగా ఉండేలా వేయించుకుంటా. నేను ఫిల్లర్స్‌కి వ్యతిరేకం అనుకోకండి. కానీ మంచి డాక్టర్ దగ్గర వేయించుకోవడం ముఖ్యం. మోసపూరిత క్లినిక్‌లో వేయించుకోవడం వల్లే నాకు ఇలాంటి పరిస్థితి ఎదురైంది. చివరికి డాక్టర్ రిక్సన్‌ని కలవడంతో నా సమస్యకు పరిష్కారం దొరికింది' అని ఇన్‌స్టాలో రాసుకొచ్చింది ఉర్ఫీ. ఈ మార్పు ద్వారా ఉర్ఫీ అందరికీ ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చింది. "మీరు బ్యూటీ ట్రీట్మెంట్లు చేయించుకునే ముందు ఒక సర్టిఫైడ్, నిపుణులైన డాక్టర్‌ను మాత్రమే సంప్రదించండి. మోసం చేసే క్లినిక్స్‌కి వెళ్తే జీవితాంతం బాధపడాల్సి రావచ్చు" అంటూ హెచ్చరించింది. ఇలాంటి వాటి పట్ల ధైర్యంగా అవగాహన కల్పించినందుకు చాలామంది నెటిజన్లు ఆమెను ప్రశంసిస్తున్నారు.



# ఎంత కష్టపడ్డానో నాకు మాత్రమే తెలుసు

ఓ ఒక్క మనిషి ఇష్టాఇష్టాలు వేరే మనిషితో మ్యాచ్ అవ్వవు. అయ్యాయి అని అనుకోవడం అపోహ మాత్ర మే. లేదబ్బా.. మా ఇద్దరివీ అవుతున్నాయి అని చాలా మందికి అనిపించొచ్చు కానీ.. అలా అయ్యాయని అనుకోవడంలోనే అభిప్రాయాలను పంచుకోవడం ఉంటుంది. ఒకర్నొకరు అర్థం చేసుకోవడం ఉంటుంది. భార్యకి ఒక డ్రెస్ నచ్చొచ్చు.. అది ఆమె ఎంతో ఇష్టపడొచ్చు. కానీ భర్తకి ఆ కలర్ అంటే అస్సలు ఇష్టం ఉండదు. కానీ.. నచ్చలేదు అని నోటితో చెప్పకపో యినా కంటి చూపుతో అర్థం చేసుకుంటుంది ఆ భార్య.

అదే అర్థం చేసుకోవడం అంటే. అక్కడ ఆమె తగ్గింది. అతని అభిప్రాయానికి విలువనిచ్చింది. ఏ.. ఆవిడే తగ్గాలా? అతను తగ్గి నచ్చింది తీసుకోచ్చు కదా అని అనుకోవచ్చు కదా అని అనిపించొచ్చు. అలా తగ్గించుకున్నదే ఆమె ఒంటిపై ఉన్న ఆ డ్రెస్. అంటే ఇద్దరూ తగ్గుతున్నారు.. ఒకరి ఇష్టా ఇష్టాలను తెలుసు కున్నారు. వాటికి గౌరవం ఇస్తున్నారు. అందుకే వాళ్ల కాపురం అన్యోన్యంగా సాగుతుంది.

ఇప్పుడిదంతా ఎందుకు చెప్పడానికి బలమైన కారణమే ఉంది. ప్రెజెంట్ జనరేషన్‌లో కొత్త జంటల కాపురాలు కూలిపోవడానికి మెయిన్ రీజన్ ఏంటంటే.. 'దీనవ్వా తగ్గేదేల్యే' అని అనుకోవడమే. అలా అనుకోబట్టే కాపురాలు కూలిపోతున్నాయి. తగ్గడం అంటే మన ఇష్టాలను చంపుకోవడమే. మన ఇష్టాలను త్యాగం చేయడమే. కానీ ఆ త్యాగంలో కూడా ప్రేమను వెతుక్కోవచ్చు అని చెప్తుంది సందీప్ మాస్టర్ భార్య జ్యోతిరాజ్ . ఇది చాలామందికి రుచించకపోవచ్చు కానీ.. కాపురాన్ని నిలబెట్టుకోవాలని అనుకున్న వాళ్లకి మాత్రం.. ఆమె మాటలు మెడిసిన్‌లా పనిచేయచ్చు.

దాంపత్య జీవితం గురించి.. తన భర్త దగ్గర తాను తగ్గడం వల్ల నిలబెట్టుకున్న కాపురం గురించి.. జ్యోతి రాజ్ ఏం చెప్పారంటే.. మైడియర్ ఫ్యూచర్ జనరేషన్ యంగ్ కపుల్స్.. వివాహం, విడిపోవడం, విడాకులు గురించి.. నా సొంత అనుభవాల ద్వారా నేను ఒక సానుకూల సందేశాన్ని పెంచుకోవాలనుకుంటున్నాను. విడిపోవడమే ఎల్లప్పుడూ ఏకైక పరిష్కారం కాదు. కొన్నిసార్లు, ప్రశాంతంగా ఉండి, మీ భర్త మీ నుండి ఏమి ఆశిస్తున్నారో అర్థం చేసుకుని గౌరవించడం వలన మార్పు వస్తుంది. సంబంధం నిలబడాలంటే.. సహనం, అతనితోమనసు విప్పి మాట్లాడుకోవడం చాలా అవసర ం. మనం అనుభవించిన వాటి ద్వారా ఎదగడానికి ప్రయత్నిద్దాం. మా జంటని చూడగానే చాలామంది అనుకుంటారు. ఎంత మంచి జంట అని. వీళ్లు ఎప్పుడూ పక్క పక్కనే ఉంటారు. చక్కగా కలిసి డాన్స్ చేస్తారని అనుకుంటారు. కానీ.. నేను ఆయన పక్కన డాన్స్ చేయడానికి ఎంత కష్టపడాలి. ఎంత కష్టపడతానో నాకు మాత్రమే తెలుసు. అలా చూసి ఇలా డిసైడ్ చేసేస్తారు. నీకు మంచి మొగుడు దొరికాడు. పక్కనే ఉంటాడని అంటారు. కానీ మొగుడు మంచోడు అయ్యేది ఎప్పుడంటే మనం తగ్గినప్పుడే. ఆ మంచి వెనుక చాలా త్యాగాలు ఉంటాయి. మన కోసం వాళ్లు తగ్గుతుంటారు.. వాళ్ల కోసం మనం తగ్గాలి.

ఈ తగ్గడం అనేది.. ప్రేమ, ఒకర్నొకరు అర్థం చేసుకోవడంలోనే ఉంటుంది. పెళ్లికి ముందు ఏదైనా కానీయండి. కానీ పెళ్లి ఫిక్స్ అయ్యింది అంటే దిల్ ప్రాపర్టీ బిలాంగ్స్ టు.. అతనిదే. అది అంతే. అతనికి ఇచ్చేయాలంతే. వాళ్లే మన ప్రపంచం. ఆయన ఒక్కసారి నో అంటే అది నో అంతే. నీ డ్రెస్ బాలేదు అని నోటితో చెప్పకపోయినా కూడా.. కంటి చూపుకి ఒక భాష ఉంటుంది. అలా చూస్తే.. హెూ మా ఆయనకి ఇది నచ్చలేదు అని. వెంటనే ఛేంజ్ చేసేయాలంతే. ఇష్టం చూపించడం అంటే అంతే. అలాగే ఉంటుంది. ఆయనకి నచ్చలేదు అంటే నచ్చలేదు అంతే. బయటకు వచ్చినప్పుడు మ్నొగుడి దగ్గర నుంచి ఫోన్ వచ్చిందంటే భయపడాల్సిందే. ఆ రెస్పెక్ట్ ఉండాలి. మా ఆయన మంచోడు అనేది నిజమే కానీ.. దాని వెనుక చాలా అండర్‌స్టాండింగ్ ఉండాలి పెళ్లాలకి' అంటూ చెప్పుకొచ్చింది జ్యోతిరాజ్. అయితే ఆమె మాటలకు చాలామంది పాజిటివ్‌గా స్పందిస్తున్నారు. మరికొంతమంది అయితే.. 'ఏ భర్త ఏం చెప్తే దానికి తలాడించాలా? భయపడాలా? వై.. ఎందుకు? అసలు మీరేం చెప్తున్నారు నెక్స్ట్ జనరేషన్‌కి? పేరెంట్స్‌తో ఉన్నన్నాళ్లూ నీ భర్త వచ్చాక నీ ఇష్టం అంటారు. తరువాత కూడా భర్త పర్మిషన్ తీసుకోవాలా? ఆ తరువాత పిల్లల పర్మిషన్ అంటారా? ఆడదాని బతుకు ఇంతేనా? ఇలాంటి సోకాల్డ్ భయాలను వీడండి' అంటూ ఓ వీరనారి జాతిని ఉద్దేశించి కామెంట్స్ సెక్షన్‌లో కామెంట్ పట్టగా.. అయితే నీ చావు నువ్వు చావు అని అంటూ ఆమెకి రిప్లైలు వస్తున్నాయి. మొగుడు మాట వినాలి.. పెళ్లం మాట మొగుడు వినేట్టు చేయాలి.. ఇచ్చిపుచ్చుకోవడంలో తప్పులేదని కొంతమంది అంటుంటే.. ఎందుకు వినాలంటూ వితండవాదానికి దిగుతూ కామెంట్ సెక్షన్‌లో పెద్ద చర్చే నడుస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,